నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
సోమవారం 22 జూలై 2024 9 పేజీలు



# జీఎస్టీ పేరుతో అదనపు బాదుడు

## - ఆర్టీసీ బస్టాండ్ లో పార్కింగ్ గుత్తేదారు నిర్వాకం
## - చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ లో వాహనాల పార్కింగ్ నిర్వహించే గుత్తేదారు పార్కింగ్ రుసుము తో పాటు అదనంగా జివిస్టి వసూలు చేస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఒక్క వాహనానికి ఒక రోజుకు నిర్ణయించిన ధర కంటే రూ 5 అదనంగా వసూలు చేస్తున్నారని, ఇదేమని ఎవరైనా వినియోగదారులు ప్రశ్నిస్తే ఐదు రూపాయలు జీఎస్టీ అని సమాధానం ఇస్తున్నారని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఏ వస్తువైనా అన్ని పన్నులతో కలిపి ధర నిర్ణయించడం జరుగుతుంది. అయితే బస్టాండ్ లోని పార్కింగ్ కేంద్రం నిర్వహకులు అదనంగా జివిస్టీ అని రూపాయలు






వసూలు చేస్తున్నారు. నిత్యం వందలాది వాహనాల యజమానుల నుండి అదనంగా వసూలు చేసే డబ్బులు లక్షలు దాటుతోందని గుసగుసలు వినిపిస్తున్నాయి. జగిత్యాల పరిసర గ్రామాల నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు బస్టాండ్ లోని పార్కింగ్ కేంద్రంలో వాహనాలునిలిపి వెళ్తారు. నిత్యం వందలాది వాహనాలు పార్కింగ్ లో పెట్టి వెళ్తుంటారు. జగిత్యాల కొత్త బస్టాండ్ లోని వాహనాల పార్కింగ్ లో గతంలో ఒక గంట నుండి నాలుగు గంటల వరకు రూ. 15, 4 గంటల నుండి 24 గంటల వరకు రూ . 25 ధరగా నిర్ణయించారు. అయితే వీటికి పది రూపాయలు చొప్పున (మిగతా 2లో)



## ఎడతెరిపి లేకుండా
# కురుస్తున్న వర్షం

## - జలమయమైన లోతట్టు ప్రాంతాలు

8 లో

**సూర్య, హుజురాబాద్/ వీణవంక**



# వైభవంగా శాకంబరి ఉత్సవాలు

## - అమ్మవారికి 54 రకాల కూరగాయలతో అలంకరణ
## - వ్యాస పూర్ణిమ సందర్భంగా ఆదిశంకరాచార్యులకు విశేష అభిషేకం
## - చండీహెూమం. అమ్మవారికి సహస్ర దీపారాధన, పల్లకి సేవా, ఉయ్యాల సేవ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న శాకంబరీ ఉత్సావాల చివరి రోజైన ఆదివారం దుర్గాభవానీ అమ్మవారు 54 రకాల కూరగాయల మాలల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వ్యాస పూర్ణిమ సందర్భంగా వ్యాస మునీకి ఫలపంచామృతాభిషేకం, విశేష పూజలు, చండీహెూమం నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి పల్లకి సేవ. సహస్రదీపాలంకరణ, ఉయ్యాల సేవ పూజలను నిర్వహించారు. 2లో



# సింగరేణిపై వర్ష ప్రభావం

- సుమారు రూ.300 కోట్ల నష్టం!
-ఎక్కడికక్కడికే నిలిచిన భారీ వాహనాలు

2 లో



**సూర్య, సెంటినరీ కాలనీ**



# మాదిగలను చిన్నచూపు చూస్తున్న రేవంత్ రెడ్డి..

## - మాజీ మంత్రి మోత్కుపల్లి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి మాదిగలను చిన్నచూపు చూస్తున్నాడని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు ఆరోపించారు. మాదిగ శక్తి ఆద్వర్యంలో పెద్దపల్లి పార్లమెంటు పరిధి సమావేశాన్ని ఆదివారం పెద్దపల్లి అమర్ చంద్ కళ్యాణ మండపంలో (మిగతా 2లో)



# క్రమ శిక్షణకు మారుపేరు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం

## -ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

దళితుల సామాజిక సాంస్కృతిక ఆర్థిక విద్యాపరమైన హక్కులతో పాటు రాజకీయపరమైన హక్కుల కోసం పోరాటం చేస్తున్న, ఆల్ ఇండియా అంబేద్కర్ యువ జన సంఘం క్రమశిక్షణకు మారుపేరని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపెల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, ఆదివారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఆర్కే గార్డెన్ లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, దళిత వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు చేపట్టిందని అవి వారికి అందే విధంగా కృషి చేస్తానన్నారు, పెద్దపల్లి జిల్లాలో దళిత వర్గాలు ఏవైనా సమస్యలుంటే తన వద్దకు రావాలని తక్షణమే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు, అంబేద్కర్ యువజన సంఘం దశాబ్దాల తరబడి దళిత అణగారిన వర్గాలకు ఏ సమస్యలు వచ్చిన తాను పరిష్కరించేందుకు



కృషి చేస్తానన్నారు.స్వతంత్రం వచ్చి 75సంవత్సరాల కాలంలో బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే భారతదేశానికి దిక్సూచిగా మారిందన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కూడా బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన ఆర్టికల్ ద్వారా వచ్చిందన్నారు, ఎస్సీ ,ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ మాట్లాడారు, దళిత అనగారిన వర్గాల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు, అంబేద్కర్ సంఘంలో పనిచేయడం వల్లనే రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ,కు మేయర్ కాగలిగాను అన్నారు.భవిష్యత్తులో దళితులకు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘానికి అండగా ఉంటా అన్నారు. ప్రధాన వక్తగా పాల్గొన్న బహుజన సేన, రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు అడ్వకేట్ కదిరే కృష్ణ మాట్లాడుతూ సామాజిక మార్పు దళిత బహుజన చైతన్యం ఉద్యమాల ద్వారానే వస్తుందన్నారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య అధ్యక్షతన జరిగిన శిక్షణ తరగతులలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, జాతీయ అధ్యక్షులు, ఎస్ వరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు, కాడరం వినయ్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు, పెద్దపల్లిజిల్లా అధ్యక్షులు లంక సదయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆసంపల్లి శ్రీనివాస్,జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, లక్ష్మణ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్, కాంపెల్లి సతీష్, కొమ్ము రమేష్, తగరం,శంకర్ లాల్, అంకని భాను, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం తదితరులు పాల్గొన్నారు,

# ఉధృతంగా పారుతున్న చిలుక వాగు

## - రాకపోకలకు అంతరాయం

**సూర్య, హుజూరాబాద్**



ఆదివారం తెల్లవారుజాము నుండి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో హుజురాబాద్ పట్టణ శివారులోని చిలుక వాగు ఉధృతంగా నీరు పారుతుంది. దీంతో కనుకుల గిద్దె – హుజురాబాద్ ల మధ్య రాకపోకలకు అంతరాయం కలిగింది. శుక్రవారం నుండి ఆదివారం వరకు వర్షం పడుతూ ఉండడం.... ఆదివారం రోజంతా వర్షం పడడంతో చిలుకవాగు ఉధృతంగా పారుతుంది. కనుకుల గిద్దె, ధర్మరాజు పల్లి గ్రామాల ప్రజలు హుజురాబాద్ కు రావడానికి అంతరాయం కలిగింది.

# సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు

**సూర్య, చొప్పదండి**



గురు పౌర్ణమి సందర్భంగా చొప్ప దండి పట్టణంలోని సాయిబాబా ఆలయంలో పల్లకీసేవా, అభిషేకా లు ఘనంగా నిర్వహించారు. సాయి మహిళా సేవా సమితి బృందం సాయి చాలీసా,హనుమాన్ సాయి పారాయణం లు చేశారు. అనంతరం పాపట్ల రవిందర్ శర్మ-వసంత దంపతులు అన్నప్రసాదం అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమం లో పాల్గొనడానికి భక్తులు పోటెత్తారు. ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి, దండె లింగన్న, దూస రాము, తాటిపెల్లి అంజయ్య, పిట్టల లచ్చన్న, కొత్తపెల్లి లక్ష్మణ్ బాబు, బ్రాహ్మణపెల్లి నాగరాజు, దూస లక్ష్మి నర్సయ్య, చిలుకనూరి లక్ష్మిరాజం, కొత్తపెల్లి శ్రీనివాస్, సాయి మహిళా సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురుపూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా వేడుకలను జరిపారు. ఆదివారం గురు పూర్ణిమను పురస్కరించుకొని దేవాలయంలో ఉదయం విఘ్నేశ్వర పూజ, రిత్విక కారణము, అఖండ దీపారాధన, అనంతరం కలశాభిషేకం, లక్ష పుష్పార్చన, సాయంత్రం దేవాలయం నుండి పురవీధుల గుండా సాయిబాబా రథయాత్ర ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో భక్తులకు అన్నదానం జరిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ వెంపటి సదానందం, సభ్యులు, భక్తులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌కు గురై పాడి గేదె మృతి

**సూర్య, జమ్మికుంట రూరల్**



విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి చెందిన ఘటన జమ్మికుంట మండలంలోని శంభునిపల్లి గ్రామ పరిధిలోని పరిమల కాలనీలో చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం కాలనీకి చెందిన చెరుకు రాజయ్యకు చెందిన పాడి గేదె మేత కోసం పొలం వైపునకు వెళ్ళిందనీ, గేదె మేత మేస్తున్న సమయంలో గాలి వర్షానికి తెగిపడిన విద్యుత్ తీగ తగలడంతో విద్యుత్ షాక్ కు గురై అక్కడిక్కడే మృతి చెందిందనీ తెలిపారు. గేదె యజమాని ఆదివారం ఉదయం గేదె కోసం వెతుకుతుండగా తెగిపడిన విద్యుత్ తీగల కింద మృతి చెందిన గేదెను గుర్తించాడు. ఈ గేదె విలువ సుమారు రూ. 60 వేలు ఉంటుందని బాధితుడి తెలిపారు. పాడి గేదె మృతి చెందటంతో తమ కుటుంబ జీవనాధారం కోల్పోయామని, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధితుడు సంబంధిత ప్రభుత్వ అధికారులను కోరారు.

# గోసంగి, కుమ్మరి కులస్థుల పోచమ్మ బోనాలలో పాల్గొన్న సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్ టౌన్**



గోసంగి, కుమ్మరి కులస్థుల పోచమ్మ బొనాలలో ఆదివారం సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.బైపాస్ లోని దేవుళ్ళపురిలో ఉన్న పోచమ్మ గుడిలో కుమ్మరి కులస్థుల బోనాల పూజలో పాల్గొన్న నరేందర్ రెడ్డికి డప్పు సప్పుల్లతో స్వాగతం పలికారు.పూజ అనంతరం కుమ్మరి కుల ప్రతినిధులు మహిళలు పోచమ్మ గుడి అభివృద్ధికి సహకరించాల్సిందిగా నరేందర్ రెడ్డిని కోరారు.జ్యోతినగర్ లోని సంతోషిమాత దేవాలయం నుండి గోసంగి కుల ప్రతినిధులు మహిళలు బోనాలెత్తుకొని పోచమ్మ గుడి వరకు వెళ్లారు.ఈ కార్యక్రమాలలో కుమ్మరి కుల ప్రతినిధులు రాధారపు శ్రీనివాస్,కొరేపు లక్ష్మయ్య, నాంపల్లి శంకర్,సదా నందం,గోసంగి కుల ప్రతినిధులు మామిడిపల్లి రమేష్, కామారపు రమణ,రామచంద్రం, సత్యం, శ్రీకాంత్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,మామిడి సత్యనారాయణ రెడ్డి,పెద్దిగారి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రాములోరిని దర్శించుకున్న పార్థసారథి రెడ్డి

**సూర్య, ఇల్లందకుంట**



అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానాన్ని ఆదివారం రాజ్యసభ సభ్యుడు హెటిరో డ్రగ్స్ అండ్ ఫార్మసీ చైర్మన్ బండి పార్థ సారథి రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వీరికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గతంలో వీరు దేవాలయం సాలహారం రాజగోపురం, దేవాలయంలో లోపల గ్రానైట్ వేయించుటకు గాను 3 కోట్ల రూపాయల నిధులతో పని చేయించారని, ప్రస్తుతం దేవాలయమునకు అవసరమైన భక్తుల వసతి గృహాలు, ఇతర పనులను చేయించుటకు గాను సంసిద్ధతను వ్యక్తం చేశారని, త్వరలో దేవాలయమునకు వసతి గదులు ఇతర పనుల నిమిత్తం నిధులు విడుదల చేస్తారని ఆలయ కార్యనిర్వహణ అధికారి కందుల సుధాకర్ తెలిపారు.

# సుడా చైర్మన్ ను కలసిన మండల కాంగ్రెస్ నాయకులు

**సూర్య, ఇల్లందకుంట**



కరీంనగర్ లో శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ( సుడా ) చైర్మన్ గా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆదివారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానం చేశారు. ఇంకా వారు ఇలాంటి మరెన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోడిశాల పరమేష్, గోలి కిరణ్, ఉప్పుల అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఖబ్రస్థాన్,ఈద్గా ప్రహరీ గోడ పనులను అడ్డుకుంటున్న వారిని పై చర్యలు తీసుకోవాలి

## -పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన మజీద్ కమిటీ సభ్యులు

**సూర్య మానకొండూర్ :**



మానకొండూరు మండల కేంద్రంలోని ఖబ్రస్థాన్, ఈద్గా ప్రహరీ గోడ పనులను అడ్డుకుంటున్న మహమ్మద్ అఫ్రోద్దీన్, సయ్యద్ అఫ్జల్, ఖాజా పాషా, మహమ్మద్ అమ్జాద్ ,బాబాతో పాటు మరో 11 మందిపై మానకొండూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు మానకొండూర్ మజీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ షరీపుద్దీన్ తెలిపారు. మానకొండూరు సుప్రీం ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ వరంగల్ రహదారి పక్కన ముస్లింలకు సంబంధించిన ఈద్గా, ఖబ్రస్థాన్, కొంత ఖాళీ స్థలం వారికి ఉందని దానిని సర్వే చేపించి ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఆ పనిని అడ్డుకోవాలని ఉద్దేశపూర్వకంగా మానకొండూరుకు చెందిన కొందరు ముస్లింలు పనిని అడ్డుకోవడంతో పాటు మజీద్ కమిటీ సభ్యులను దుర్భాషలాడుతూ దౌర్జన్యం చేసి పనులు అడ్డుకున్నారని వారు తెలిపారు. ప్రహరి గోడ క్యూరింగ్ పనులు చేస్తున్న కమాలోద్దీన్ అను వ్యక్తిని చంపుతామని వారు బెదిరించినట్లు తెలిపారు. సయ్యద్ అఫ్జల్ అనే వ్యక్తి ఖబ్రస్థాన్ స్థలాన్ని ఆక్రమించడమే కాకుండా అక్రమంగా ఇల్లులు నిర్మించాడని వారు ఆరోపణ చేశారు. అది ఎక్కడ బయటకు వస్తుందని భయంతో కొందరి ముస్లిం యువకులతో మజీద్ కమిటీ సభ్యులను బదనాం చేస్తూ, బూతులు తిడుతూ, మజీద్ కమిటీ నిర్ణయాన్ని తప్పుదోవ పట్టిస్తూ, పెద్దమనుషులను అవమానపరచడం చేస్తున్నారని వారు ఆవేదన చెందారు. ఇప్పటికైనా పనులను అడ్డుకుంటూ, వారిని బదనాం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు మీడియా ముందు తెలిపారు.ఈ మీడియా సమావేశంలో సయ్యద్ సిరాజుద్దీన్, మహమ్మద్ రోఫ్ ఖాన్, ఉమెజార్, గౌస్ ఉద్దీన్, మహమ్మద్ రజాక్, అల్తాఫ్ హుస్సేన్, అభిబ్ ఉద్దీన్, తదితరులు ఉన్నారు.

# నేడు పెద్దలింగాపూర్‌కు ఎమ్మెల్యే రాక

**సూర్య. ఇల్లంతకుంట..**

.నేడు(సోమవారం)మండలం లోని పెద్ద లింగాపూర్ కు మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపెల్లి సత్యనారాయణ రానున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపెల్లి రాఘవరెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు అంతగిరి వినయ్ కూమార్ ఆదివారం ప్రకటనలో తెలిపారు.మవారం 12.గంటలకు పెద్దలింగపూర్ గ్రామంలో వీరనారి చిట్యాల ఐలమ్మ విగ్రహం ఆవిష్కరణ,మండల పరిషత్ కార్యాలయంలోసి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.మాజీ సర్పంచ్ లు, సభ్యులు,మండల ప్రజాప్రతినిధులు,అన్ని అనుబంధ సంఘల అధ్యక్షులు,జిల్లా,మండల,గ్రామ నాయకులు మహిళ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఎస్సైని సన్మానించిన బిఆర్ ఎస్ నాయకులు

**సూర్య ముస్తాబాద్**



నూతనంగా వచ్చిన ఎస్సై గణేష్ ను మర్యాదపూర్వకంగా బిఆర్ ఎస్ నాయకులు శాలువాతో సత్కరిం చారు.ఈ కార్యక్రమములో బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు కొమ్ము బాలయ్య,గూడెం మాజీ ఉపసర్పంచ్ షాడ శ్రీనివాస్,లు పాల్గొన్నారు.

# 45 శాఖలతో 2843 కోట్ల వ్యాపారం

**- మల్టీ స్టేట్ కో అపరేటివ్ బ్యాంకుగా అవతరించిన గాయత్రీ బ్యాంక్ - గాయత్రీ అర్బన్ బ్యాంక్ చైర్మన్ ముత్యాల లక్ష్మణ్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**




ఖాతాదారుల సేవే లక్ష్యంగా పనిచేస్తూ 45 శాఖలతో రూ. 2843 కోట్ల వ్యాపారంతో అభివృద్ధి పథంలో గాయత్రి అర్బన్ బ్యాంకు ఉందని బ్యాంకు చైర్మన్ ముత్యాల లక్ష్మణ్ రెడ్డి అన్నారు. జగిత్యాల లో ఆదివారం జరిగిన గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సర్వ సభ్య సమావేశంలో చైర్మన్ లక్ష్మణ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బ్యాంకు స్థాపించిన 24 సంవత్సరాల కాలంలో, 7 లక్షల 25 వేల మంది వినియోగదారులను కలిగి 2843.44 కోట్ల వ్యాపారాన్ని కలిగి మల్టీ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంకుగా అవతరించిందని పేర్కొన్నారు. అభివృద్ధికి కారణమైన బ్యాంకు ఖాతాదారులకు, సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. బ్యాంకుకు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఆధార్ అనుసంధాన పేమెంట్ సేవలను ప్రారంభించామని తెలియజేశారు. 344 బ్యాంకింగ్ కరెస్పాండెంట్స్ని నియమించి వినియోగదారుల చెంతకు బ్యాంకు సేవలను తీసుకొని వచ్చామని తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ రూ. 22 కోట్ల 44 లక్షల నికర లాభాన్ని నమోదు చేసుకొని స్టాటుటరీ ఆడిటర్లచే ఏ క్లాస్ బ్యాంకుగా వర్గీకరించబడ్డామని లక్ష్మణ్ రెడ్డి వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరాంతానికి 3500 కోట్ల వ్యాపార లక్ష్యాన్ని, 1 లక్ష నూతన ఖాతాదారులను సేకరించే సంకల్పంతో పనిచేస్తున్నామన్నారు. రిజర్వు బ్యాంకు అనుమతితో ఆరు బ్రాంచీలు గల యాదగిరి లక్ష్మి నరసింహస్వామి కో-ఆపరేటివ్ అర్బనుగాయత్రీ బ్యాంకులో గత నెలలో విలీనం చేసుకోవడం జరిగిందన్నారు. అంతే కాకుండా నూతనంగా ఇప్పటి వరకు 16 బ్రాంచీలు ప్రారంబించామని ఇందులో 8 బ హైదరాబాద్ లోని వివిధ ప్రాంతాలతో , మిగతా 8 బ్రాంచీలను తెలంగాణలోని పలు పట్టణాలలో ప్రారంబించామని తెలిపారు. అలాగే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని ముఖ్య పట్టణాలలో మరో 21 బ్రాంచీలను ప్రారంబించుటకు ఏర్పాట్లు చేస్తున్నామని, తద్వారా మొత్తం 66 బ్రాంచీల నెట్వర్కు కి గాయత్రి బ్యాంకు చేరుకోబోతుందని వెల్లడించారు. ఆర్ టి జి ఎస్, ఇంటర్ నెట్ బ్రాంకింగ్ వంటి సేవలను అందుబాటులోకి తేనున్నామని తెలియజేశారు. బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీ వనమాల శ్రీనివాస్ మార్చి ,2024 నాటికి ఆడిటెడ్ జమ-ఖర్చు, ఆస్థి-అప్పుల, లాభనష్టముల నివేదికలను సమావేశంలో సమర్పించారు. గడిచిన 24 సంవత్సరాల కాలంలో తమదైన శైలిలో వినియోగదారులకు అనుకూలమైన వేళలలో పారదర్శకమైన సత్వర సేవలందిస్తూ మార్చి2024 వరకు బ్యాంకు డిపాజిట్లలో 11.67శాతం వృద్ధి సాధించి 1475 కోట్ల 95 లక్షల డిపాజిట్లను కలిగి ఉందని చెప్పారు. ఋణాలలో 10.91శాతం వృద్ధితో 1050 కోట్ల 81 లక్షల ఋణ నిలువ, 433 కోట్ల 53 లక్షల పెట్టుబడులను కలిగి, 22 కోట్ల 44 లక్షల నికర లాభాన్ని ఆర్జించి 116 కోట్ల 28 లక్షల నెట్వర్త్ కలిగి ఉన్నామని సి ఈ ఓశ్రీనివాస్ తెలియజేశారు. ఈ సమావేశంలో ప్రమాదవశాత్తు మరణించిన గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాదారులైన బోమ్మకంటి గణపతి, ఆమందు గంగారాం, పోటువత్తిని శంకరయ్యల కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 1 లక్ష రూపాయల చొప్పున ప్రమాదబీమా చెక్కులను చైర్మన్ , సి ఈ ఓలు అందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉపాధ్యక్షులు మన్నె సౌజన్య, డైరెక్టర్లు ఎ. రాజిరెడ్డి, ఎ. సత్యం, వై. అశోక్, కె. శ్రీనాథ్, బి. విజయ్, వాసాల మాధవి, ఎస్. రవి కుమార్, ఆర్. సతీష్, సభ్యులు, ఖాతాదారులు, సహకార అధికారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్ల ఆధ్వర్యంలో గురు పూర్ణిమ వేడుకలు

**సూర్య జగిత్యాల**



గురువు నేర్పిన పాఠాలే భవిష్యత్ జీవితానికి పునాదులుగా నిలుస్తాయని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. ఆదివారం అసోసియేషన్ కార్యాలయంలో గురు పూర్ణిమ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా 16 మంది గురువులను,తమకు ట్యూషన్ చెప్పి వివిధ వృత్తుల్లో రిటైర్డ్ అయిన ఆరుగురిని గురు భక్తి తో శిష్యులు పట్టు శాలువాలు, కానుకలతో సన్మానించారు. అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ అమ్మా, నాన్న ప్రేమతో పెంచగలరని, తమకు తెలిసిన కొన్ని విషయాలను మాత్రమే చెప్పగలరని,కానీ గురువు సమస్త లోకాన్ని చదవడం ఎలానో నేర్పిస్తాడన్నారు. పురాణాల ప్రకారం మహాభారతంను రచించిన వేద వ్యాసుడు గురు పూర్ణిమ రోజే జన్మించాడని,ఈ పవిత్రమైన రోజును గురు పూర్ణిమ గా జరుపుకుంటారని ,ఈ రోజు గురువుల ఆశీస్సులు తీసుకున్న వారికి ఖచ్చితంగా శుభాలే జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,ఎం .డి.యాకూబ్,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, దిండిగాల విట్టల్,సతీష్ రాజ్,మానాల కిషన్,సింగం గంగాధర్,పబ్బా శివానందం, జి.రాజ్ మోహన్, ఒజ్జల బుచ్చిరెడ్డి,సౌడాల కమలాకర్, సత్యనా రాయణ, కొక్కు నారాయణ, కండ్లే గంగాధర్,దుబ్బేశం,ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మాటు కుంట కట్ట

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము నుండి సూరంపేట కు వెళ్ళే రోడ్డు లో కోనాపూర్ గ్రామ సరిహద్దు ప్రాంతం లో మాటు కుంట కట్ట తెగి ప్రమాదకరంగా మారింది. గత సంవత్సరం లో కురిసిన భారీ వర్షాలకు కట్ట తెగడం తొ సూరంపేట, గంగారం తండా గ్రామాలతో పాటు మేడిపల్లి, కథలాపూర్, మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. గత సంవత్సరం తెగిన కట్టకు అప్పటి పాలకులు,అధికారులు నామ మాత్రపు చర్యలు చేపట్టి తాత్కాలిక మరమ్మత్తులు చేసి రొడ్డును పునరుద్ధరించారు. ప్రస్తుతం గత మూడు నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మాటు కుంట కట్ట మళ్ళి తిరిగి ప్రమాద అంచున పడింది. అధికారులు తొందరగా స్పందించి తగిన విధంగా చర్యలు చేపట్టి కట్ట కు మరమ్మత్తులు చేయాలని భవిష్యత్తు లో కూడా ఇబ్బందీ రాకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ప్రమాదకర డ్రైనేజ్ కల్వర్టును పరిశీలించిన చైర్పర్సన్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డు 19వ వార్డులో నివాస గృహంకు ఆనుకొని రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న డ్రైనేజ్ కల్వర్టు ను జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఆదివారం పరిశీలించారు. అధిక డ్రైనేజీ వర్షం నీరు ప్రవహస్తుండడంతో కల్వర్టు సగం కూలిందని త్వరలోనే కల్వర్టు సమస్య పరష్కారానికి కృషి చేస్తున్నారు. జగిత్యాల బైపాస్ రోడ్డు పై రహదారి ఇరువైపుల ప్రమాద కరమైన చెట్లు విద్యుత్ స్తంభాలు, భారీ వర్షం కారణంగా కూలి ప్రమా దాలు జరుగతున్నాయని వెంటనే బైపాస్ రోడ్డు మీద ఉన్న చెట్లను చెట్ల కొమ్మలు తొలగించాలని అధికారులకు మున్సిపల్ చైర్పర్సన్ ఆదేశాలు చేశా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ శంకర్ ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని 15వ వార్డు హాజీపూర లో గలబస్తి దావఖాన లో "వినాయక లిటిల్ స్టార్ పిల్లల హాస్పిటల్ " డాక్టర్ ఆడెపు హర్షిత , వినాయక డెంటల్ కేర్ డాక్టర్ ఆడెపు అనురాగ్ వైద్యుల తో పాటుస్థానిక వార్డ్ కౌన్సిలర్ ఆడెపు కమలమధు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరానికి విశేషస్పందన లభించింది. ఈ శిబిరంలో 300 చిన్న పిల్లలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉచిత క్యాంపులు నిర్వహిస్తామని డాక్టర్స్ హర్షిత అనురాగ్ లు తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో 15వ వార్డ్ కౌన్సిలర్ ఆడెపు కమలమధు తో పాటు 2వార్డ్ కౌన్సిలర్ రేష్మా రఫీ మజర్ పాషా బస్తి దావఖాన డాక్టర్స్ శృతిలయ, స్టాఫ్ నర్సు దీప, మాదవి,ముక్రమ్ ,బేగ్ మూర్తజా అలీ బేగ్, ఆడెపు ఆనంద్ వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## విఆర్ఏ ల వారసులకు త్వరితగతిన నియామక ఉత్తర్వులు ఇప్పించాలి

**- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి వినతి**

**సూర్య జగిత్యాల**



గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జి.ఓ ప్రకారం 3797 మంది 61 ఏళ్ళు పైబడిన విఆర్ఏ ల వారసులకు త్వరితగతిన నియామక ఉత్తర్వులు ఇప్పించాలని ఆదివారం కరీంనగర్ పట్టభద్రులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి జగిత్యాల ఇందిరా భవన్ లో ఒక వినతి పత్రాన్ని అందజేశారు. గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఆర్ఎలను రెగ్యులర్ చేస్తూ కారుణ్య (వారసత్వ) నియామకాల కోసం జి.ఓ. ఎం.ఎస్. నెం. 81 %డ% 85 ప్రకారం 3797 మంది 61 ఏళ్ళు పైబడిన వారి వారసులకు ఉద్యోగ నియామకం కోసం జీవోలు జారీ చేయబడ్డాయని తెలిపారు. కాని జీవోలపైన స్టే ఉన్న కారణంగా నియామక ఉత్తర్వులు ఇవ్వలేదని 2023,11,21 హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్తర్వులనుసారం జిఓ నెం. 81 పైన గల స్టే ఎత్తివేసిన విషయం గురించి ఎమ్మెల్సీకి వివరించారు. గత 5 నుండి 10 సంవత్సరాలుగా 61 ఏళ్ళు దాటిన విఆర్ఏ వారసులు ఉన్నత విద్యార్హతలు కలిగి ఉండడం వలన సేవలను ఎమ్మార్వో కార్యాలయాలలో అందిస్తూనే ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకుపోవడానికి మావంతు కృషి కూడా చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 17 మంది విఆర్ఏలు కూడా మరణించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెం. 81, 85 ప్రకారం మొత్తం 20556 మంది విఆర్ఎలలో 16758 మంది వివిధ డిపార్ట్మెంట్లలో వారి వారి అర్హతలను బట్టి నియామక ఉత్తర్వులు, ఐడీలు కూడా ఇవ్వడం జరిగిందని, కాని 61 ఏళ్ళు పైబడిన విఆర్ఏ వారసులకు ఇప్పటి వరకు ఎలాంటి నియామక ఉత్తర్వులు ఇవ్వలేదని, గత 10 నెలలుగా 20555 విఆర్ఏలు చేయవలసిన విధులను 3797 మంది మాత్రమే నిర్వహిస్తున్నట్లు వివరించారు. 3797 మంది 61 ఏళ్ళు పైబడిన విఆర్ఎల వారసులకు నియామక ఉత్తర్వులు ఇప్పించి తమ కుటుంబాలను ఆదుకోవాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి ఇచ్చిన వినతి పత్రంలో ఆ సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు.

## శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్

**సూర్య -కోరుట్ల**




కోరుట్ల పట్టణంలోని శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలప్రాంగణంలో ఈనెల 24 బుధవారం ఉదయం 10:30 గంటలకు , హెచ్డిఎఫ్సి యాక్సిస్ బ్యాంక్ లలో ఉద్యోగాల కొరకు క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని , కావున నిరుద్యోగ యువతీ యువకులు ఈ సదవకాశాన్ని వృధా చేసుకోకుండా సద్వినియోగం చేసుకోగలరని శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ తెలిపారు . ప్రతి రెండు నెలలకు ఒకసారి శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని ఇప్పటివరకు ఎన్నో క్యాంపస్ డ్రైవులు నిర్వహించడం జరిగింది అని ప్రిన్సిపాల్ పోతని నవీన్ కుమార్ తెలియజేశారు . ఈ క్యాంపస్ డ్రైవ్ లో ఎంతోమంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించి ఉపాధి పొందుతున్నారని అన్నారు. మరిన్ని వివరాల కోసం8106764653 ఈ నెంబర్కు సంప్రదించాలన్నారు. ఈ క్యాంపస్ డ్రైవ్ కి వచ్చే నిరుద్యోగ యువతీ యువకులు గ్రాడ్యుయేషన్ మరియు 30 సంవత్సరాలు వయసు మించకూడదు డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఎస్ఎస్సి, ఇంటర్ , డిగ్రీ కి సంబంధించిన సర్టిఫికెట్లు మరియు ఆధార్ కార్డు మీ యొక్క రెస్యూమ్ తీసుకొని ఇంటర్వ్యూకి రావాలన్నారు.

## అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దు

**సూర్య మల్లాపూర్**



భారీ వర్షాల దృష్ట్యా మండల ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని ఎస్ఐ పబ్బ కిరణ్ కుమార్ సూచించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, గోదావరి పరీవాహక ప్రాంతం, చెరువుల వద్దకు మత్స్యకారులు కాని ప్రజలు చేపల వేటకు వెళ్లవద్దని తెలిపారు. పర్యవేక్షణ ఫోటోలు అంటు ప్రమాదపు సాహసాలు చేయవద్దని అన్నారు. రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని, విద్యుత్ స్తంభాలు వైర్లను చేతులతో తాకవద్దని పేర్కొన్నారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే డయల్ 100కి ఫోన్ చేసి సహాయం పొందాలని వెల్లడించారు.



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
పెద్దపల్లి
సోమవారం 22 జూలై 2024 

# వర్షపు నీరు, బురదలో కూర్చుని మహిళల నిరసన గళం

## -25వ డివిజన్ లో రోడ్లు వేయకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తాం -కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ లో రోడ్లు పూర్తిగా దెబ్బతినడమే కాకుండా వర్షపు నీరు ఎక్కడపడితే అక్కడ నిలిచిపోవడంతో ప్రజలు ఆ రోడ్లపై నడిచే పరిస్థితి లేదని ఆ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం 25వ డివిజన్ చెందిన మహిళలు వర్షపు నీరు, బురదలో కూర్చుని ఇవేమి రోడ్లు.. ఇదేమి పాలన... అంటూ నిరసన కు దిగారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సుమలత రాజు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా 25 డివిజన్ పరిధిలో అధికారులు అభివృద్ధి పనులు చేపట్టడాన్ని పూర్తిగా నిలిపివేశారని, ఎవరి మాటలు విని ఆ విధంగా ప్రవర్తిస్తున్నారో అర్థం కావడంలేదని, కనీసం రోడ్లు వేయడంలో కూడా అధికారులు విఫలం కావడం పట్ల డివిజన్ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. తన డివిజన్ పరిధిలోని పద్మావతి కాలనీ, కేసిఆర్ కాలనీ, ప్రగతి నగర్, ఆర్టీసీ కాలనీ, సాయి నగర్, చంద్రబాబు కాలనీ, టీచర్స్ కాలనీ, బృందావనం కాలనీ అభివృద్ధి కోసం అధికారులు ఎటువంటి నిధులు కేటాయించకపోవడం ద్వారా ప్రజల నుండి తీవ్ర నిరసన వ్యక్తమవుతుందని, అధికారులు ఇదే విధానాన్ని కొనసాగిస్తే ప్రజలు అవసరమైతే కలెక్టరేట్ ముట్టడించి ఉన్నతాధికారులకు డివిజన్ సమస్యలు తెలిపేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. రెండేళ్ల క్రితం పద్మావతి కాలనీ రోడ్డు నిర్మాణం కోసం టెండర్ ఆహ్వానించి పనులు ప్రారంభించినప్పటికీ, మళ్లీ ఏం జరిగిందో ఏమో తెలియదు గానీ నిర్దాక్షిణ్యంగా అధికారులు ఆ పనులను ఎందుకు నిలిపివేశారో చెప్పాలని కార్పొరేటర్ సుమలతరాజు డిమాండ్ చేశారు. పద్మావతి కాలనీ రోడ్డు పూర్తిగా అధ్వాన్నంగా మారడంతో నిత్యం ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయని, స్కూల్ లకు వెళ్లే పిల్లలు కిందపడి గాయాల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

# విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## - ట్రాన్స్కో ఏఈ శ్రీనివాస్.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

మండలంలోని రైతులు తడిచిన చేతులతో స్టార్టర్లు గాని మోటర్లు కరెంట్ స్తంభాలను పట్టుకోవద్దని ట్రాన్స్ కో ఏఈ శ్రీనివాస్ తెలిపారు. విద్యుత్ లైనుకు చెట్ల కొమ్మలు తగిలితే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. స్విచ్ బోర్డులను బయటపెట్టిన లైట్లను నీటిలో తగలకుండా చూసుకోవాలని తెలిపారు. చిన్నపిల్లలను కరెంటు వస్తువుల వైపు రాకుండా ఉతికిన బట్టలను ఇనుప తీగల మీద వేయకుండా చూడాలని, వర్షం పడే టప్పుడు టీవీ, ఫ్రిడ్జ్, కంప్యూటర్లను స్విచ్ ఆఫ్ చేసి ఉంచాలన్నారు. కరెంట్ లైన్ కింద సెల్ఫోన్ మాట్లాడకూడదని, ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైనా డ్యామేజ్ అయినచో సంబంధిత జేఎల్ఎంలకు కార్యాలయం సిబ్బంది దృష్టికి తీసుకురావాలన్నారు. ఎటువంటి విద్యుత్ ఇబ్బందులు తలెత్తిన వెంటనే అధికారులకు సమాచారం అందించి సహకరించాలని ఏఈ ప్రజలను కోరారు.

# మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి తిలక్ నగర్ కు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ 32 వ వార్డు అధ్యక్షులు కోట సమ్మయ్య అనారోగ్యం తో ఇటీవల మృతి చెందగా దశ దిన కర్మ సందర్భంగా ఇంటికి వెళ్లి, వారి చిత్రపటానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి, రానున్న రోజుల్లో వారికి అండగా ఉంటానని తెలిపి, అలాగే ఇప్పుడు 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, 12వ వార్డు కౌన్సిలర్ నాంసాని సరేష్ బాబు ఉన్నారు.

# వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

## - పెద్ద పెల్లి ఏసిపి జి కృష్ణ

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి డివిజన్ పరిధిలోని కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు ఎవరు బయటకు రావద్దని పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ అన్నారు. ఆదివారం పెద్దపల్లి సిఐ ఆర్.కృష్ణ, బసంత్ నగర్ పెద్దపెల్లి ఎస్ఐ లు స్వామి, లక్ష్మణరావు లతో కలిసి సబితం (గౌరిగుండాల జలపాతం) ,పెద్దబొంకూర్ దస్తగిరి పల్లి కొత్తపల్లి లోని లోతట్టు ప్రాంతాలను సందర్శించి పరిశీలించారు. నిరంతర వర్షపాతం కారణంగా జలపాతాన్ని సందర్శించకుండా వార్న్ఫ్లెక్సీలు మరియు బారికేడ్లుఏర్పాటు చేయడం జరిగిందని ఏసిపి కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా హాయ్ ఆయన మాట్లాడుతూ అవసరమైతే తప్ప ఎవరు బయటకు రాకూడదని, చాపలు పట్టడానికి వెళ్లకూడదని, అదేవిధంగా తడిగా ఉన్న కరెంటు స్తంభాలని ముట్టుకోకూడదని, వాటర్ ఫాల్స్ సందర్శకులు ఎవరూ కూడా ఈ సమయంలో రాకూడదని అన్నారు. ఏదైనా ఆపద సంభవిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, లేకుంటే 100 కి కాల్ చేయాలని తెలియజేశారు.

# విద్య నేర్పిన గురువు కు సన్మానం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని పెద్ద బొంకూర్ గ్రామంలో గురు పౌర్ణమి సందర్భగా మిట్టపల్లి శ్రీనివాస్ లౌకిక విద్య నేర్పిన గురువు మిట్టపల్లి కనకయ్య కాళ్ళు కడిగి పూల మాల వేసి శాలువాతో సత్కరించి సన్మానించారు. గురువు వ్యాస భగవానుడు వేదాలను అందించి ఎలా మనుగడ జీవన విధానం పద్ధతులు తెలియజేశాడో అదేవిధంగా విద్య నేర్పి సమాజ మనుగడకు దోహదం చేసిన గురువును సత్కరించడం మన జీవితంలో ఎదుగుదలకు దోహదం చేస్తుందని మిట్టపల్లి శ్రీనివాస్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కల్వల తిరుపతి గౌడ్, కలవేన రవి ముదిరాజ్ , వేముల సురేష్, తోటపల్లి వెంకటేశం, ఏలిగేటి రాయమల్లు, తగరం మదునయ్య, డబ్బేట లింగయ్య, పొలవెన కొమురయ్య, కారుపాకల రాజయ్య తదితరులు పాల్గొన్నారు..

# ట్రిపుల్ ఐటి లో సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం లోని రొంపికుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోవ తరగతిలో 9.8 జీ. పి. ఏ సాధించి బాసర ట్రిపుల్ ఐటి లో సీట్లు సాధించిన బూర్ల శృతి, అనవేన అక్షయలను ఆ గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే వీరికి ప్రోత్సాహకంగా నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎం.పి.పి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్, పద్మశాలి సంఘం అధ్యక్షులు కుందారపు బాపు, తెలుగు ఉపాధ్యాయులు అశోక్, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి జిల్లాలో ఎంపీఓ లను బదిలీ చేసిన కలెక్టర్

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి జిల్లాలో ఎంపీఓ లను ఆయా మండలాల నుండి బదిలీ చేస్తూ కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. రామగిరి మండల నుండి మోతే సమిరెడ్డిని సుల్తానాబాద్ కు, ధర్మారం నుండి రమేశ్ ను రామగిరి కి బదిలీ చేశారు.పాలకుర్తి నుండి షబ్బీర్ పాషను ఓదెల మండలం కు, పెద్దపల్లి నుండి వి. సుదర్శనను పాలకుర్తికి, ఎలిగేడు నుండి అనిల్ రెడ్డి ని జూలపల్లికి, ముత్తారం నుండి వేణును అంతర్గామకు, సుల్తానాబాద్ నుండి ఫయాజ్ ను పెద్దపల్లికి, శ్రీరాంపూర్ నుండి గోవర్ధన్ శ్రీరాంపూర్ కే, అంతర్గామ నుండి వాజిద్ ఖాన్ ను సిరిసిల్ల జిల్లాకు, జూలపల్లి నుండి కే కిరణ్ ను ధర్మారంకు బదిలీ చేశారు. కాటం భాస్కర్(ఓదెల),శేషయ్య సూరి(కమాన్ పూర్) కౌన్సిలింగ్ కు హాజరు కానట్లు తెలిసింది. వీరికి ఎక్కడ పోస్టింగ్ ఇవ్వలేదు. మంథని ఎంపీఓ పోస్ట్ ఖాళీగా ఉంది.

# ఫొటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ..!

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర ఫోటో %డ% వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 26, 27, 28 తేదీలల్లో హైదరాబాద్ కేబీఆర్ కన్వేన్షన్ హాల్లో జరిగే తెలంగాణ ఫోటో గ్రాఫర్ల పండుగ ఎక్స్పో పోస్టర్ ను ఆదివారం కమాన్ పూర్ మండల ఫోటో %డ% వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో కమాన్ పూర్ బస్టాండ్ వద్ద ఏ. ఎస్. ఐ బాలాజీ నాయక్, హెడ్ కానిస్టేబుళ్ళు రహమాన్, జంపయ్యల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పోలీస్ శాఖ కు ఫోటోలు ఎంతో విలువైన సమాచారాన్ని తెలియజేస్తుంటాయాన్నారు. నేరాలు జరిగిన ప్రదేశాల్లో తీసే ఫోటోలు ఆ సంఘటన తీరు తెన్నులు తెలియజేస్తాయన్నారు. ఇంకా ఎన్నో పదాల భావాన్ని ఒక్క ఫోటో తెలియజేయగలదన్నారు. ఎన్నో ఫోటోలు గత స్మృతులను తెలియజేస్తూ తీపి జ్ఞాపకాలుగా మిగులుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో.. అధ్యక్షులు కొండి అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి పోలుదాసరి రమేష్, కోశాధికారి జంగిలి పోచాలు, సభ్యులు వడ్లకొండ తిరుపతి, తోట శ్రీనివాస్, ముత్యం సతీష్ గౌడ్, తోట నానీ, కొంతం కుమార్, కొత్తపల్లి సతీష్, చింటూ, తోడేటి సాయి, బర్ల సదానందం, కొండి సాయి, అభి, బాణాల చరణ్, సందవేన నాగరాజు, జంగపల్లి నాగరాజు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి.

## - పెద్దపల్లి ఎమ్మెల్యేకు వినతి.

**సూర్య-పెద్దపల్లి టౌన్**



రాష్ట్రంలో నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని సంఘం నాయకులు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావుకు ఆదివారం వినతిపత్రం అందజేశారు. నాయిబ్రాహ్మణ కులస్థుల సమస్యలు పరిష్కరించాలని, ఆదిశగా సీఎం దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్పోరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు నిధులు కేటాయించాలని, కార్పోరేషన్ కు పాలక మండలి ఏర్పాటు చేయాలని కోరారు. నామినేటెడ్ పదవుల్లో నాయిబ్రాహ్మణులకు అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు సూత్రపు పరమేశ్, పట్టణ అధ్యక్షుడు సొన్నాయిటెంకం సురేష్, నాయకులు గొల్లపెల్లి రాజమల్లు, ముత్యాల భూమయ్య, సొన్నాయిటెంకం తిరుపతి, హరీష్, చందు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల పేర్లను సవరణ చేయండి..ప్రజాభవన్ లో పిర్యాదు

## -మాజీ ఎంపీటీసీ ఏలువాక

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం చందనాపూర్, సింగిరెడ్డి పల్లె, ఉప్పర్ల కేసారం గ్రామాలలో ఓటర్ల పేర్లు సవరణ చేయాలని కోరుతూ మాజీ ఎంపీటీసీ, యువజన కాంగ్రెస్ నాయకుడు ఎలువాక ఓదెలు హైదరాబాదులోని ప్రజాభవన్ లో ఫిర్యాదు చేశాడు. చందనాపూర్, సింగిరెడ్డి పల్లె గ్రామపంచాయతీలను వేరు చేశారని, ఈ క్రమంలో ఉప్పర్ల కేసారం గ్రామము లేదని, సింగరేణి తీసుకుందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా చందనాపూర్, సింగిరెడ్డి పల్లె, ఉప్పర్ల కేసారం గ్రామాలలోని ఓటర్లు వేరే ప్రాంతాలలో నివసిస్తున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. కానీ స్థానిక అధికారులు ఈ గ్రామాలలో ఉంటున్నట్లు ఓటర్ లిస్ట్ తయారు చేయడం పై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. వెంటనే ఓటర్ల లిస్టును పరిశీలించి,లేని ఓటర్ లను తొలగించాలని కోరారు.

# వస్త్ర పరిశ్రమ జేఏసీ రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేద్దాం

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పవర్లూమ్ వస్త్ర పరిశ్రమలో నెలకొన్న విద్యుత్,ఉపాధి ఇతర సమస్యలను ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంలో భాగంగా సిరిసిల్ల పవర్లూమ్స్ వస్త్ర పరిశ్రమ, అనుబంధ పరిశ్రమల సమాఖ్య జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం నుండి సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ వద్ద రిలే నిరాహార దీక్షలకు సంబంధించిన వాల్ పోస్టర్ ను జేఏసీ సభ్యులు చేనేత వస్త్ర వ్యాపార సంఘ భవనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చేనేత వస్త్ర వ్యాపార సంఘం అధ్యక్షులు తాటిపాముల దామోదర్,ఆసాముల సంఘం అధ్యక్షులు సిరిసిల్ల రవి,ఏఐటీయూసీ, సిఐటియు కార్మిక సంఘాల నాయకులు పంతం రవి,కోడం రమణలు మాట్లాడుతూ మానవుల మానాలను కాపాడే నేతన్నలకు ఉపాధి కల్పించి చేయూతనందించా ల్సిన ప్రభుత్వం గత 6 మాసాలుగా సిరిసిల్ల పవర్లూమ్ వస్త్ర పరిశ్రమ ను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడం వలన దాదాపు ఇప్పటికే 10 మంది నేతన్నలు ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకుని చనిపోయారని,అయిన ప్పటికీ ప్రభుత్వం నేతన్నల జీవితాలతో చెలగాట మాడుతుందని మండి పడ్డారు. పరిశ్రమలో విద్యుత్తు,ఇతర సమస్యల వల్ల పరిశ్రమపై ఆధారపడిన కార్మికులకు ఉపాధి లేక ఇబ్బందులకు గురవుతున్నారని,యజమాను లు,ఆసాములు తమ జీవనాధారమైన సాంచెలను పగలగొట్టి తుక్కుకింద అమ్ముకుంటున్నారని తెలిపారు. ఇదే జరిగితే సిరిసిల్లలో పవర్లుమ్ వస్త్ర పరిశ్రమ కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతుంద న్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభం నుండి బయట పడాలంటే సిరిసిల్ల పవర్లూమ్ వస్త్ర పరిశ్రమలోని యజమానులు,ఆసాములు,కార్మిక, అనుబంధ పరిశ్రమల సంఘల నాయకులు ప్రజలు రిలే నిరాహార దీక్షలో పాల్గొని విజయవంతం చేయాల ని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆడెపు భాస్కర్,కట్టెకోల లక్ష్మీనారాయణ,మండల సత్యం, బండారి అశోక్, గౌడ రాజు,ఏనుగుల ఎల్లయ్య, బూట్ల నవీన్,శ్రీరామ్ సత్యం,కోడం అశోక్,మండల బాలరాజు,గంగుల శ్రీనివాస్, శ్రీగాద విష్ణు, అన్నల్దాస్ శ్రీనివాస్,సిరిమల్ల సత్యం,కుమ్మరి కుంట కిషన్, చేరాల అశోక్,నల్ల ప్రదీప్,సాప గణేష్ సభ్యులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఆన్ లైన్‌లో సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులు

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలోని క్యాంపు కార్యాలయం లో సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులను ఆన్ లైన్ చేసేందుకు గాను ఆన్లైన్ ప్రక్రియను సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ లాంఛనంగా ప్రారంభిస్తారని తెలిపారు ఇటీవల సిఎంఆర్ఎఫ్ చెక్కుల జారీ, దరఖాస్తుల విధానంపై సమీక్షించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇక నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే మానకొండూర్ నియోజకవర్గం లో సోమవారం నుంచి ఆన్లైన్ కు శ్రీకారం చుడుతున్నారు. దీంతో దరఖాస్తుదారులకు మేలు జరుగుతుంది. దరఖాస్తు నెంబరును వెంటనే పొందే వీలు ఉంటుంది. దరఖాస్తుల పరిశీలన,స్టేటస్ గురించి తెలుసుకొనే అవకాశం ఉంటుంది ఇదిలా ఉండగా సిఎంఆర్ఎఫ్ దరఖాస్తుల నమోదులో మాన కొండూర్ నియోజక వర్గం రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచింది. డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి ఇప్పటి వరకు 1750 సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులు నమోదయ్యాయి. ఇంతగా రాష్ట్రంలోని ఏ నియోజకవర్గంలో కూడా సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులునమోదు కాకపోవడం విశేషం అని తెలిపారు

## చొప్పదండి నూతన ఎస్.ఐగా జి.అనూష భాధ్యతల స్వీకరణ

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ.గా జి. అనూష ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో 11 మంది ఎస్ ఐ లను బదిలీ చేస్తూ కమిషనర్ అభిషేక్ మహంతి ఇటీవల ఉత్తర్యులు జారీ చేశారు. ఇందులో భాగం గా చొప్పదండి ఎస్ ఐ గా పని చేస్తున్న ఉపేంద్ర చారి కరీంనగర్ ట్రాఫిక్ విభాగానికి బదిలీ కాగా ఆయన స్థానంలో 2018 బ్యాచ్ కు చెందిన జి.అనూష చొప్పదండి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా ఆదివారం నాడు బాధ్యతలు స్వీకరించారు. అనూష గతంలో చొప్పదండి సర్కిల్ పరిధిలో ని రామడుగు ఎస్సైగా, అనంతరం రామగుండం కమీషనరేట్ కు బదిలీ పై వెళ్లిన ఆమె ఇటీవలే కరీంనగర్ కమీషనరేట్ కు బదిలీ పై వచ్చారు.

## జగిత్యాలలో డబ్ల్యూజెఐ సన్నాహక సమావేశం

**సూర్య జగిత్యాల**



భారతీయ మజ్దూర్ సంఘ్ (బి ఎం ఎస్,) అనుబంధ జర్నలిస్టు యూనియన్ ఐన వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జగిత్యాల జిల్లా శాఖ ఏర్పాటు కోసం ఆదివారం సీనియర్ జర్నలిస్టులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి యూనియన్ రాష్ట్ర నాయకులు తాడూరు కరుణాకర్, ప్రమోద్ లు ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. సిటీ కేబుల్ అధినేత టీవీ సూర్యం అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో తాడూరి కరుణాకర్ మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద కార్మిక సంఘం బిఎంఎస్ అనుబంధంగా జర్నలిస్టు యూనియన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జర్నలిస్టులందరూ ఒక కుటుంబంగా భావిస్తూ వారి న్యాయమైన హక్కుల సాధన కోసం కృషి చేస్తుందన్నారు. వారం రోజుల్లో జిల్లా స్థాయిలో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసి సభ్యత్వ నమోదు, నూతన కార్యవర్గం ఏర్పాటుకు శ్రీకారం చుట్టేందుకు సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు రాజేందర్ రెడ్డి, శశిధర్, సంపూర్ణ చారి, జిల్లా సత్యం, సందీప్ రావు,రాజేష్, వేణుగోపాల్, ఆనంద్, గుండేటి రాజు, మారుతి, హరికృష్ణ , శ్రీనివాస్, రాజిరెడ్డి, నాగరాజు, ప్రసాద్, హైదర్,సుధీర్ తదితరులు హాజరయ్యారు.

## పాముకాటుతో యువతీ చికిత్స పొందుతూ మృతి

**సూర్య సైదాపూర్**



మండలంలోని ఆకునూరు తండా గ్రామంలో పాము కాటుతో బర్మా శిరీష( 21) అనే యువతి మృతి చెందింది. మంగళవారం 9 గంటల సమయంలో పొలం కాడికి పోతుండగా నల్లత్రాచు పాము శిరీష ఎడమ కాలుకు కాటేసింది. పాము కాటేసింది అని చుట్టుపక్కల ఉన్న రైతులకు తెలుపగా వారు కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం 10 గంటలకు చనిపోయిన సభ్యులు పోలీసులు తెలిపారు. శిరీష మరణం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఘనంగా కాంగ్రెస్ అధ్యక్షుని పుట్టినరోజు వేడుకలు

**సూర్య కోరుట్ల**



అఖిలభారత కాంగ్రెస్ కమిటీ (ఏ ఐ సి సి) అధ్యక్షుడు మల్లికార్జున కార్గే పుట్టిన రోజు వేడుకలు కోరుట్ల పట్టణంలోని భీముని దుబ్బ కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఘనంగా నిర్వహించారు. కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగా ధర్ కేక్ కత్తిరించి కార్యక్రమాలను ప్రారంభించారు .కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగరావు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వడి కృష్ణారావుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు గంగాధర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ తో పాటు పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి మ్యాకల నర్సయ్య ,తెడ్డు విజయ్, తోడేటి శ్రావణ్ కుమార్ ,దండిక రాజం ,తోడేటి శంకర్, ఎం డి కలీం పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం అయిన మాట్లాడుతూ కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు పరిచి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగుల చెందాతో కూడిన ఆరోగ్య పథకాన్ని వెంటనే ప్రవేశపెట్టి అమలు చేయాలి అన్నారు. బకాయిపడ్డ కరువు భత్యం డీఏలను వెంటనే మంజూరు చేయాలి అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని, ఉద్యోగ పెన్షన్లకు ఆదాయం పన్ను పరిమితిని పెంచేటట్లు కేంద్ర ప్రభుత్వం పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి అమలైనట్టు చూడాలని, తెలంగాణ బాబా సాహెబ్ అంబేద్కర్ సచివాలయంలోకి హెచ్వోడీల నుండి 12.5 శాతం కోట అమలు చేసి ఉద్యోగులను పంపాలనీ అన్నారు. 317 జీవోలోని లోపాలను సవరించి పిఓ 2018 తో భవిష్యత్ ఉద్యోగ నియామకాలకు వర్తించినట్లు చర్యలు తీసుకోవాలని, పాత ఉద్యోగులకు పాత సీనియార్టీని కొనసాగించాలని, ఇంటిరియర్ రిలీఫ్ ను 5 శాతం నుండి 20 శాతం పెంచాలని అన్నారు. నూతన జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో నూతన కేడర్స్ స్ట్రెంత్ ను పాత జిల్లాలలో ఉన్న విధంగా అదనపు క్యాడర్ స్ట్రెంతును మంజూరు చేయాలని కోరారు.

## రైతు బీమా ధీమా రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య ఎండపల్లి**

మండలంలో రైతులు, రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారులు అయ్యోరి వినోద్ ,అయ్యోరి అజయ్ కుమార్ ,కుసరి మౌనిక, ఆదివారం ప్రకటన లో తెలిపారు, 18 నుండి 59 సంవత్సరాల లోపు గల రైతులు అర్హులని ,రైతు బీమా కొరకు దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు ఫారం, భూమి పట్టాదార్ పాస్ పుస్తకం, బ్యాంకు ఖాతా, పట్టా దార్ ఆధార్ కార్డ్ ,నామిని ఆధార్ కార్డ్ ,వివిధ జిరాక్స్ ప్రతులను ఆగస్టు 5వ తేదీలోగా మీ మీ క్లస్టర్లలోని వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలని కోరడం జరిగింది అలాగే గతంలో రైతు బీమా కొరకు దరఖాస్తు చేసుకున్న వారు చేర్పుల,మార్పులు కొరకు మాత్రం చివరి తేదీ జూలై 30వ తేదీ లోపు అవకాశం ఉందని, మరింత సమాచారం కొరకు ఆయా క్లస్టర్ వేదికల్లో సంప్రదించాలని వారు కోరారు.

### గాండ్ల తిలకుల జిల్లా సంక్షేమ సంఘం

## ఎన్నికలలో సంగెం ప్యానెల్ ఘనవిజయం

### -జిల్లా అధ్యక్షులుగా సంగం వెంకటరాజం

### - ప్రధాన కార్యదర్శిగా చంద సతీష్ ఎన్నిక

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో గాండ్ల తిలకుల జిల్లా సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. ఈ ఎన్నికలలో సంగెం వెంకటరాజం,లెక్కల నగేష్ ప్యానెల్ పోటీ పడగా హోరాహోరీగా సాగిన ఎన్నికలలో వెంకట్రాజం ప్యానల్ ఘనవిజయం సాధించింది. ఈ ఎన్నికలలో 638 మంది కుల సభ్యులు తమ ఓటు హక్కు వినియోగించుకోగా, వెంకట్రాజన్ ప్యానల్ కు 372 లెక్కల నగేష్ ప్యానెల్ కు 260 ఓట్లు నమోదు అయ్యాయి. మరో ఆరు ఓట్లు చెల్లకుండా పోయాయి. 112 ఓట్లతో వెంకటరాజం ప్యానెల్ విజయాన్ని సొంతం చేసుకుంది. ప్రధాన కార్యదర్శిగా చంద సతీష్, ఉపాధ్యక్షులుగా ఎర్రంశెట్టి సత్యనారాయణ, కోశాధికారిగా జక్కం మధుబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా వెల్ది రాజమల్లు, సహాయ కార్యదర్శిగా రామభక్తుల మహేందర్, కార్యవర్గ సభ్యులుగా రామ భక్తుల మల్లేశం ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని కుల సంఘం సభ్యులు ఘనంగా శాలువాతో పూలమాలలు వేసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకట్రాజం, సంద సతీష్ మాట్లాడుతూ కుల సంఘం అభ్యున్నతి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. కుల సంఘం సభ్యుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తామని, ఎవరు ఈ ఆపద వచ్చిన తమను సంప్రదించాలని కోరారు. ఎన్నికల నిర్వహణ అధికారులుగా జక్కం సత్యనారాయణ జక్కం రమేష్ జక్కం మారుతి పిల్లలమర్రి సత్తయ్య రాజేంద్ర రమేష్ వ్యవహరించారు.

## మానేరు పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

### - కాల్వశ్రీరాంపూర్ తహసీల్దార్ జహేద్ పాషా.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నీటి ప్రవాహం ఎక్కువ ఉన్నందున మండలంలోని మానేరు పరివాహక గ్రామాలు పోచం పల్లి, మిర్జంపేట, కిష్టంపేట, మోట్లపల్లి, చిన్నారతుపల్లి, పెద్దరాతుపల్లి గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాహసిల్దార్ జహేద్ పాషా సూచించారు. కావున రైతులు కరెంటు మోటార్ల కోసం వెళ్లకూడదనీ. పశువుల కాపరులు అదేవిధంగా మత్స్యకారులు వాగుల వైపు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని నీటి ప్రభావం ఎక్కువ ఉన్నందున ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అందువల్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలనీ తాహసిల్దార్ కోరారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

### -మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

**సూర్య జగిత్యాల**



తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వేదికగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమనీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జగిత్యాల మైనార్టీ కమ్యూనిటీ హాల్లో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్య ంలో ఆదివారం ఉచిత హెల్త్ క్యాంపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డీఎస్పీ రఘు చందర్, సీనియర్ వైద్యులు డా,చందర్, డా,షహీద్ బెగ్, డా, ఎంఎ రఫీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరు పేదలకు ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోకి తేవడానికి వైద్య శిబి రం నిర్వహించడం సంతోషదాయకమన్నారు. ఈకార్యక్రమంలో మైనార్టీ నాయ కులు, ఉర్దూ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు మైనార్టీ మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ది ప్రజా పాలన..ఫామ్ హౌస్ పాలన కాదు..

## - రైతును రాజుగా చేసేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం... - కేకే మహేందర్ రెడ్డి

**సూర్య సిరిసిల్ల టౌన్**

కాంగ్రెస్ పార్టీది ఫామ్ హౌస్ పాలన కాదని, ముఖ్యమంత్రితో సహా మంత్రులు,ఎమ్మెల్యేలు ప్రజా పాలన కొనసాగిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసీఆర్,కేటీఆర్,హరీష్ రావులపై కేకే మహేందర్ రెడ్డి ఘాటుగా స్పందిం చారు. మాటమీద నిలబడి ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని,గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తిలు కడుతున్నా మని, రైతులకు మొదటి విడతలో 32 వేల కోట్ల రుణ మాఫీ చేసిందన్నారు.రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,మిగతా రుణాన్ని ఆగస్టు 15 లోపు మాఫీ చేసి తీరుతుంద న్నారు. కేసీఆర్ లాగా ఫామ్ హౌస్ లో ఉండి నిర్ణయాలు తీసుకోవడంకాదని, మంత్రులందరూ కమిటీగా ఏర్పడి రుణమాఫీ విధివిధానాలను రూపొందిం



చారన్నారు.రైతుబంధు పథకంపై ప్రజా భిప్రా యాలు సేకరిస్తున్నమని,రుణమాఫీపై మాట్లాడే అర్హత కేసీఆర్,కేటీఆర్,హరీష్ రావులకు లేదన్నారు. బిఆర్ఎస్ పీఠాలు కదులుతున్నాయనే తలా తోక లేని విమర్శలు చేస్తున్నారని మండి పడ్డారు.రుణమాఫీ చెయ్యకపోతే రాజీనామా చేస్తానని ముఖ్యమంత్రి అంటే,రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న హరీష్ రావు ఇప్పుడు ఆరు గ్యారెంటీల పేరిట మాట మారుస్తున్నాడని, నిరుద్యోగులకు ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభు త్వం కట్టుబడి ఉందని,రాజకీయ లబ్ధి కోసమే నిరుద్యోగులను రెచ్చగొడుతున్నారని అన్నారు. తెలం గాణ ఆడపడుచులకి ఇచ్చిన మాటకు కట్టుబడి గ్యాస్ సబ్సిడీపై 600 కోట్లు,గృహజ్యోతి పథకానికి 200 కోట్ల రూపాయలను ఇస్తున్నామని తెలిపారు.రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి ప్రజల నెత్తిపై అప్పు బారాన్ని మోపిన ఘనత బీఆర్ఎస్ దేనని,రైతులను ఆదుకొనే ఉద్దేశ్యంతో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేన ని అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,తంగాళ్ళ పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్, జిల్లా చేనేత అధ్యక్షులు గోనె ఎల్లప్ప,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర దేవరాజు, జిల్లా నాయకులు గడ్డం నర్సయ్య,వైద్య శివ ప్రసాద్, కత్తెర దేవదాస్,మ్యాన ప్రసాద్,మున్సిపల్ కాన్సిలర్ డాక్టర్ రవి,మాజీ ఎంపీటీసీ బైరివేనీ రాము,బిమావరం శ్రీనివాస్, శంకర్,మిరాల శ్రీనివాస్,రాపెల్లి కళ్యాణ్,కిరణ్ పాల్గొన్నారు.

## బడ్జెట్ లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి.

### - ఎస్ఎఫ్ఐ. జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్

**సూర్య. ఇల్లంతకుంట**



ఈ నెల 23 నుండి నిర్వహించే బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారం గానికి 30% నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికీ శిథిల వ్యవస్థలో పాఠశాల భవనాలు ఉన్నాయని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు బలిదానాలు చేసిన విద్యారంగాన్ని అభివృద్ధి చేయటంలో గత ప్రభుత్వం విఫలమైందన్నారు. గత ప్రభుత్వం కేజీ %శీ% పీజీ అని చెప్పి విద్యార్థులకు మాయమాటలు చెప్పి మోసం చేసింది మళ్ళీ అలాంటి పరిస్థితి ప్రస్తుత ప్రభుత్వంలో సమస్యలు రవద్దన్నారు. ఇంటర్ ప్రభుత్వ కళాశాలలో మధ్యన భోజనం అమలు చెయ్యాలి. డేస్కు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ హాస్టల్ లో మెనూ ప్రకారం భోజనం పెట్టాలన్నారు. గత ప్రభుత్వం విద్యారంగాన్ని చిన్న చూపు చూసింది అన్నారు ఇప్పటికైన అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి 30% నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా మహంకాళి దేవి ఆషాడ బోనాలు

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని గత సంవత్సరంలో నిర్మాణం పూర్తి చేసుకున్నా మహాలక్ష్మి భూలక్ష్మి సమేత మహంకాళి అమ్మవారి దేవాలయం లో పౌర్ణమి ఆదివారం మహా పర్వదిన సందర్భంగా మండల ప్రజలు బోనాలను సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడి పంటలు బాగా పండాలని మండల ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని భక్తులు బోనాలను సమర్పించారు. ఆదివారం రోజున విశ్వకర్మలు వైశ్యులు, పద్మశాలీలు భక్తిశ్రద్ధలతో బోనాలను అమ్మవారికి సమర్పించారు. మహంకాళి ఆలయ పునర్నిర్మాణ కర్త మల్లుగారి నర్సయ్యగౌడ్ 28వరకు మండల ప్రజలు బోనాలను సపర్పించాలని సూచించారు. సుమారు వంద సంవత్సరాల నుండి గ్రామ ప్రజలందరూ కోరుకుంటున్న మహంకాళి అమ్మ వారికి దేవాలయం పూర్తి చేసుకుని మొదటి సంవత్సరం అందరూ సుఖ సంతోషాలతో భాగస్వాములు అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



## తడగొండ దత్త సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు..

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండ లో గల దత్త సాయి ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అర్చకులు రజనీకాంత్ ఆధ్వర్యంలో ఉదయం నుండి సాయినాథునికి అభిషేకం, అర్చన, హారతి పూజలు నిర్వహించారు. అనంతరం రౌతు రమ రాజు కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఆలయ కమిటీ చైర్మన్ కనకా రెడ్డి మాట్లాడుతూ దత్త సాయి ఆలయంలో ప్రతి పౌర్ణమికి అన్నదాన కార్యక్రమం అభిషేకాలు అర్చన పూజలు నిర్వహించబడునని సాయి భక్తులకు ఎల్లవేళలా ఆయన కృప ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షాల వల్ల గొర్రెల కాపర్లు జాగ్రత్తలు పాటించండి

**సూర్య తంగళ్లపల్లి**



వర్షంలో గొర్లను మేపడానికి గొర్ల కాపర్లు వెళ్లినప్పుడు జాగ్రత్తగా ఉండాలి,ఉరుములు మెరుపులు వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఉరిమినప్పుడు చెట్ల కింద ఉండకూడదు,గొర్లను వరద దారుల నుండి దాటించేటప్పుడు జాగ్రత్త వహించాలని,భారీ వర్షం పడితే గుట్టల వైపు వెళ్లకూడదు అని యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు మిరాల శ్రీనివాస్ యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఘనంగా గురుపూర్ణిమ వేడుకలు

**సూర్య రుద్రంగి**

గురుపూర్ణిమ పురస్కరించుకొని రుద్రంగి మండలంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో ఆర్చకులు ఉదయం నుండే ప్రత్యేక బాబాకు పూజలు చేశారు. ఆలయంలో స్వామి వారికి ఉదయం 6గంటలకు వేద మంత్రాలతో, పంచామృత అభిషేకము జరిపి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం సాయిబాబా పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, ఆలయ కమిటీ సభ్యులు తీగల శ్యామ్ రావు, అంగల మల్లేశం, తీపి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, చెలుకల తిరుపతి, గట్ల ప్రకాష్, మంచె నారాయణ, సూర యాదయ్య, పడాల అంజయ్య, గణేష్, రమేష్ లతో పాటు మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

### - ఎస్సై డి.సుధాకర్

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలంలోని దేశాయి పల్లి గ్రామ శివారులో గల వాగు నుండి నెరెల్ల గ్రామానికి అక్ర మంగా ఇసుక రవాణా చేస్తు న్నారు అని సమాచారం రావడంతో తంగళ్ళపల్లి ఎస్సై.డి. సుధాకర్,సిబ్బంది మల్లేశం,కిరణ్,సంపత్ తో కలిసి వెళ్లి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్ %ూ23ు%7225 ఇసుక ట్రాక్టర్ మీద కేసు నమోదు చేసి సీజ్ చేయడం జరిగింది అని తంగళ్ళపల్లి ఎస్ఐ డి సుధాకర్ తెలిపారు. ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్,ఓనర్ అయిన నేరేల్ల గ్రామానికి చెందిన దాసరి.రాజు పై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేయడం జరిగింది. అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని,నిందితులు ఎంతవారాలైన ఉపేక్షించబోమని ఎస్సై డి.సుధాకర్ తెలిపారు.అక్రమ ఇసుక రవాణా సమాచారం సేకరించిన కానిస్టేబుల్ లను ఎస్సై అభినందించారు. మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే డయల్100 ద్వారా సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ కు ఘన సన్మానం

**సూర్య ముస్తాబాద్**



గురు పౌర్ణిమ సందర్భంగా పిఎస్ అంబేద్కర్ నగర్ ప్రధానోపాధ్యాయులు బిసిటిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ ను బీసీ యువజన సంఘం జాతీయ కార్యదర్శి ఈడుగురాలా సురేష్ బీసీ యువజన సంఘం మండల నాయకులు కదిరే శంకర్ గౌడ్ ఆధ్వర్యములో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ గురువులు తమ దగ్గర ఉండే విద్యా సంపద శక్తియాలన్నిటిని వినయ విధేయతలతో సద్గుణాలతో సద్గుణవంతులైనా శిష్యులకు దరాపోస్తు తమ శిష్యులు తమను మించిన విజ్ఞాన వ%శీ%తులు కావాలని కోరుకునేది గురువులకు ప్రతి ఒక్కరూ రుణపడి ఉంటారని అన్నారు.



## గంజి వాగు దగ్గర రాకపోకలు నిలిపివేత

### - ఎంపీడీవో జయశీల..

**సూర్య బోయినపల్లి**

ఏకధాటిగా కురుస్తున్న వర్షాలతో బోయినపల్లి మండలం స్తంభంపల్లి లోని గంజి వాగు వద్ద నిర్మిస్తున్న హై లెవెల్ వంతెన వద్ద వర్షాలతో తాత్కాలిక మట్టి రోడ్డు బీటలు పడడంతో రాకపోకలు నిలిపివేసినట్లు ఎంపీడీవో జయశీల తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో పాత నివాస గృహాలు కూలిపోతున్నవో గుర్తించాలని, గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థ ఎప్పటికప్పుడు శు భ్రంగా ఉంచాలని కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రవీందర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శులు ఉన్నారు.

## రైతు భీమా కి దరఖాస్తు ఆహ్వానం

### - మండల వ్యవసాయ అధికారి ప్రణిత

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం రైతులకు మండల వ్యవసాయ అధికారి ప్రణీత ప్రకటన ద్వారా తెలిపారు.రైతు భీమా పాలసీ సంవత్సరం 2024 కి దరఖాస్తులకు ఆహ్వానం కొత్త రైతులు - జూన్ 28 వరకు పట్టా పాస్ బుక్ వచ్చిన వారు, రైతు భీమా నామినేషన్ ఫారం, పట్టాదారు ఆధార్ కార్డు, భూమి పాస్ బుక్ , జిరాక్స్, నామినీ ఆధార్ కార్డు మీ వ్యవసాయ విస్తీర్ణ అధికారికి/ వ్యవసాయ అధికారికి ఆగస్టు 5వ తేదీలోగా చేసుకోవాలి.గతం లో భీమా చేసుకున్న రైతులు భీమా లో మార్పులు, చేర్పులకు ( ఆధార్ లో కానీ, వయసులో కానీ, నామినీ మార్పు కానీ ఉంటే) జూలై 30 లోపు దరఖాస్తు ఇవ్వాలి.18 నుండి 59 సంవత్సరాలు వయస్సు ఉన్న రైతులు మాత్రమే అనగా 14 ఆగస్టు 1965 నుండి 14 ఆగస్టు 2006 మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే ఈ రైతు భీమకు అర్హులని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం

**సూర్య, హుజురాబాద్:**
గత మూడు రోజులుగా వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తుండడంతో హుజురాబాద్ పట్టణంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. దీంతో పలువురి ఇళ్లు నీట మునుగగా, దుకాణాలల్లోకి నీరు చేరడంతో పలువురు ఇబ్బంది పడ్డారు. శుక్రవారం 3.32 సెంటి మీటర్ల వర్షపాతం, శనివారం 1.52 సెంటి మీటర్లు వర్షపాతం, ఆదివారం 7.86 సెంటిమీటర్ల వర్షపాతం నమోదయ్యాయి. ఆదివారం తెల్లవారుజాము నుండి సాయంత్రం వరకు వర్షం కురుస్తూనే ఉంది. ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో పట్టణ శివారులోని చిలుకవాగులో నీటి ప్రవాహం పెరిగింది. హుజురాబాద్ పట్టణంలోని మామిండ్లవాడ, గ్యాస్ గోదాం ఏరియా, కిందివాడ, ఏక్ మినార్ ఏరియా, గాంధీనగర్, బుడగ జంగాల కాలనీ, ఎస్ఐడబ్ల్యుకాలనీ, సిద్ధార్థనగర్, ఏకలవ్య కాలనీ, కొత్తపల్లి, ఇందిరానగర్ లోని సిక్కులవాడ, బోర్నపల్లిలోని తెనుగువాడ, దమ్మక్కపేట ఎస్సీకాలనీ, ఇప్పల్ నర్సింగాపూర్ ఎస్సీకాలనీ తదితర ప్రాంతాలలో వర్షం నీరు రోడ్లు జలమయ%శీ% కాగా పలువురు ఇండ్లలోకి నీరు చేరింది. మామిండ్లవాడలో నల్లాల బావి చివరలు మొత్తం కూలగా అధికారులు టిప్పర్లతో మొరం నింపారు. రోడ్లన్ని జలమయంగా మారగా కౌన్సిలర్ ఉజ్మానూరిన్ పారిశుధ్య కార్మికులతో పలు చోట్ల గండిపెట్టించి నీరు పోలాల మీదుగా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల క్రీడా మైదానంలలో నీరు నిండడంతో వాకర్స్ సిబ్బంది పడ్డారు. హుజురాబాద్ బస్టాండ్ ఆవరణలో వర్షం నీరు భారీగా నిలువ ఉండడంతో చెరువును తలపించింది. వాహనదారులు, ప్రయాణీకులు, బాటసారులు లోతట్టు ప్రాంతాల్లో నిలచిన వర్షం నీరుతో కొంత అవస్థలు పడ్డారు.

### సహాయక చర్యలు....

వర్షాల వల్ల హుజురాబాద్ పట్టణంలో ఏర్పడ్డ పరిస్థితులను సరి చేయడానికి మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ కిషన్ రావు, జవాన్లు రాజు, రమేష్, అనిల్ ఆయా కౌన్సిలర్లు సందర్శించి శిథిలమైన ఇండ్లల్లో ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించి, సహాయ చర్యలు చేపట్టారు. పట్టణంలోని బుడగ జంగాల కాలనీ మొత్తం నీట మునగడంతో పూరి గుడిసెల్లో ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మున్సిపల్ కౌన్సిలర్ ములుగు సృజన సిబ్బంది ఆధ్వర్యంలో సహాయక చర్యలు చేపట్టారు.



### వీణవంక మండలంలో నిండిన చెరువులు, కుంటలు

**సూర్య, వీణవంక**
బంగాళఖాతంలో ఏర్పడిన ఉపరితల అవర్తనంతో వీణవంక మండలం రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఆదివారం ప్రజలు పనులకు వెళ్ళకుండా ఉండడంతో జనజీవనం స్థంభించడముతో పాటు వాగులు ప్రవహిస్తుండగా చెరువులు, కుంటలు నిండి మత్తళ్ళు తొక్కేస్తాయిలో ఉన్నాయి. కాగా మరో రెండు రోజులు కురిసే భారీ వర్షాలతో వీణవంక, నర్సింగాపూర్ వద్ద నూతన బ్రిడ్జి పనులు కొనసాగుతున్న క్రమములో రవాణా సౌకర్యం కొనసాగేందుకు సదరు గుత్తేదారు నిర్మించిన తాత్కాలిక రోడ్డు అదే విధంగా కనపర్తి గ్రామ శివారులో గల నూతన బ్రిడ్జి నిర్మాణాపు పనులు కాంట్రాక్టర్ చేపట్టాక పోవడంతో తాత్కాలిక నీటి ప్రవహంతో తెగిపోయే ప్రమాదమున్నందున ప్రజల సౌకర్యార్థం అధికారులు తాత్కాలిక చర్యలు చేపట్టాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.







## సింగరేణి యజమాన్యం నిర్లక్ష్యంతోనే కార్మికుల మృతి

### -మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**సూర్య, సెంటినరీ కాలనీ 04 :**
ఇటీవల ఓసీపీ-2 గని ప్రమాదంలో మృతి చెందిన ఉప్పు వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ లు పరామర్శించారు. సింగరేణి యజమాన్యం నిర్లక్ష్యంతోనే ఓసీపీ-2లో ఇద్దరు కార్మికులు మృతి చెందారని ఆయన ఆరోపించారు. మృతుడు ఉప్పుల.వెంకటేశ్వర్ల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వెంకటేశ్వర్లు కుటుంబానికి తమ సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు, భార్య, పిల్లలు తమకు జరిగిన అన్యాయాన్ని వారికీ వివరించారు. కొత్తగా గెలిచిన యూనియన్ తన భర్తను వేధింపులకు గురిచేస్తున్నారని గడిచిన రెండు నెలలుగా బాధపడుతూ చెబుతుండేవాడని అతని భార్య వాపోయింది. తమ తండ్రి మృతికి అధికారుల వేధింపులు, రక్షణ చర్యలు చేపట్టకుండా పనులు చేయించడమే కారణమని ఆయన కుమారులు తెలిపారు. తమకు న్యాయం చేయాలని వారు కోరగా బీఆరెస్ పార్టీలో పక్షాన అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. వారి వెంట బీఆరెస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు శెంకేషి రవీందర్, బీఆరెస్ పట్టణ అధ్యక్షుడు కాపురబోయిన భాస్కర్, రత్నాపూర్ మాజీ ఎంపీటీసీ ధర్మల రాజసంపత్, మాజీ ఉపసర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి, ఓసీపీ-2 ఫిట్ సెక్రటరీ వేముల రవిశంకర్, సీనియర్ నాయకులు దేవ శ్రీనివాస్, వేగోలపు మల్లయ్య, పుల్లెల కిరణ్, బుద్దె ఉదయ్, మట్ట రాజు,ఉప్పుల ఈశ్వర చారి, కనక చారి తదితరులు ఉన్నారు.





## రహదారి గుంతలమయం

### - ప్రయాణికులకు తప్పని తిప్పలు
### - పట్టించుకోని అధికారులు

**సూర్య కోనరావుపేట**
కోనరావుపేట మండలంలోని నాగారం,పల్లిమక్త గ్రామాల మధ్య ప్రధాన రహదారి బురదమయమై నీటి గుంతలు ఏర్పడ్డాయి. ఇటీవల కురిసిన వర్షంతో రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో నీరు నిలవడంతో గ్రామస్తులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోనరావుపేట మండల ప్రజలు వేములవాడ రాజన్న ఆలయానికి ఈ రహదారి గుండానే నిత్యం ఎంతోమంది భక్తులు వెళ్తుంటారు. చిన్నపాటి వర్షానికి రోడ్డంతా బురదమయం అవడంతో ప్రయాణికులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో మర్తన పేట నుండి వేములవాడ నంది కమాన్ వరకు తారు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు కాగా పనులు చేపట్టిన కాంట్రాక్టర్ నిధులు సరిపోకపోవడంతో నాగారం,పల్లిమక్త గ్రామాల మధ్య సుమారు 2కిలోమీటర్ల వరకు తారు వేయకుండా వదిలేశాడు. గతంలో ఎన్నోసార్లు అధికారులకు, పాలకులకు విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, ప్రభుత్వ పెద్దలు పట్టించుకోని మిగిలిపోయిన రోడ్డుకు తారువేయాలని మండలప్రజలు కోరుతున్నారు.




## వర్షాలతో స్థంభించిన జనజీవనం

**సూర్య జగిత్యాల**
రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జన జీవనం స్థంభించిపోయింది. ఎడితేరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో నీరు చేరింది. పట్టణంలోని అంగడి బజార్, టవర్ ప్రాంతంలో నీరు రోడ్లపై పారుతూ వాహన చోధకులకు ఇబ్బందిగా మారింది. కృష్ణా నగర్ లో డ్రైనేజీ నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. జిల్లాలో అధికారులు ఇప్పటికే ఆరెంజ్ జోన్ గా ప్రకటించి సిబ్బందిని అప్రమత్తం చేశారు.

## భారీ వర్షాల నేపథ్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. జిల్లాలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, నిండిపోతున్న చెరువుల వల్ల ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో కూలిపోయే అవకాశం ఉన్న ఇళ్లల్లో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు ప్రజలు అవసరం అయితే తప్ప బయటకు రావద్దని తెలియజేశారు. అత్యవసర సమయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 18005995459, o91 80084 69511 లను సంప్రదించాలని కోరారు.

# షిరిడి సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు-అలివేణి దంపతులు పూజలలో పాల్గొన్నారు. జీఎం మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితానికి మార్గనిర్దేశం చేసి, ముక్తి వైపు నడిపించి వందుకు కృషి చేసిన గురువుల పట్ల ఇదే గౌరవం అన్నివేళలా పాటించాలని కోరారు. ఈ రోజు వ్యాసమహాముని పుట్టిన రోజు కాబట్టి ఈ రోజుకంత ప్రాధాన్యత ఉందన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తారు,ఆ జన్మను జీవించే కళ నేర్పేది మాత్రం గురువే కాబట్టి గురువులను ఎల్లప్పుడు గౌరవించుకోవాలని కోరారు. ఈ పూజ కార్యక్రమములు ఆలయ ప్రధనార్చకులు శ్రీ గోవర్ధనగిరి వేణు మనోహర చార్యులు, సాయిబాబా ఆలయ అర్చకులు శ్రీ గోవర్ధనగిరి శ్యాం సుందర చార్యుల చే ఉదయం.5:00 గంలకు నగర సంకీర్తన తో మొదలై పూజ కార్యక్రమములు 7:00గం లకు శతఘటాభిషేకం..అభిషేకం.. సహస్రనామార్చన నిర్వహించారు.అనంతరం మధ్యాహ్నం హారతి తీర్థ ప్రసాదములు వితరణ. మహా అన్న ప్రసాదం వితరణ కీర్తేశేషులు కే.విశ్వే శ్వర్ రావు, లవకుమార్ కుటుంబ సభ్యులు కొసరాజు వెంకట అనిల్ కుమార్ భాగ్యలక్ష్మి దంపతుల వారి చే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 ఎస్.ఓ.టూ జీఎం గుంజపడుగు రఘుపతి దంపతులు, టెంపుల్ చైర్మన్ వనం.రాంచెందర్ రావు, వర్కింగ్ చైర్మన్ గంట వెంకటరమణారెడ్డి, కార్యదర్శి ముప్పిడి రవీందర్ ,వైస్ ప్రెసిడెంట్ కాటం సత్యం, కోశాధికారి విశ్వశర్ రావు, తులసి ,వెగోళపు.సత్యనారాయణ గౌడ్ ,ముత్యాల శ్రీనివాస్,తిప్పర్తి రవీందర్ రెడ్డి, ఆలయ పూజారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బాపూజీ నగర్ లో గల షిర్డీ సాయిబాబా మందిరంలో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సాయిబాబా ను దర్శించుకుని భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. రామగిరి మండలం రామయ్య పల్లి శిరిడీ సాయిబాబా దేవాలయంలో కన్నూరి శ్రీశైలం ఆధ్వర్యంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు జరిగాయి.

## భారీ వర్షానికి బాత్రూంపై నేలకొరిగిన చెట్టు

**- తప్పిన ప్రమాదం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం ముస్యాల గ్రామంలో భారీ వర్షానికి గాలికి చెట్టు బాత్రూం పై పడటంతో గోడలు పూర్తిగా కూలిపోయాయి. గ్రామంలోని సుందిళ్ల లక్ష్మికి చెందిన బాత్రూం పై భారీ చెట్టు పడిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. కొద్దిసేపు ముందే అందులో ఇంటివారు వెళ్లి రావడం జరిగింది. వారు ఇంట్లోకి వచ్చిన కొద్దిసేపట్లోనే చెట్టు బాత్రూం పై పడటంతో గోడ పూర్తిగా ధ్వస్సం అయ్యింది. క్షణాల్లోనే ప్రాణ నష్టం జరిగేది. ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ఇంటి కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. కూలిన గోడలను తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు పరిశీలించారు. అలాగే భారీ వర్షాల వల్ల జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ స్తంభాలను ముట్టకూడదని అన్నారు. పాత గోడల ఇండ్లలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## సిరిసిల్లలో ఘనంగా పోచమ్మ బోనాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



పట్టణంలోని 3వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి ఆధ్వర్యంలో శ్రీ పోచమ్మ తల్లి బోనాల పండుగను కన్నుల పండగగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ డి.లావణ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆషాఢ మాసం లో పోచమ్మ తల్లి అమ్మవారిని ఎంతో భక్తి శ్రద్ధలతో కొలుస్తూ సమాజ హితం కోరి ప్రతి సంవత్సరం బోనాల పండుగ నిర్వహిస్తామని అందులో భాగం గా 3వ వార్డులోని ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యంగా బోనాన్ని వండి నెత్తిన బోనమెత్తుకొని సాంప్రదాయ పద్ధతుల్లో ఐక్యమత్యంగా అమ్మవారిని స్మరించుకుంటూ డబ్బు చప్పుళ్ళు,పోతురాజుల నృత్యాల మధ్య అంగరంగ వైభవంగా జరిగాయని అన్నారు. పోచమ్మ తల్లి చల్లని దీవెనలు ప్రజలపై ఉండాలని పాడి పంటలు,వ్యాపారాలు,చేతి వృత్తులు వివిధ రంగాలు లాభసాటిగా సాగాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు,పుర ప్రముఖులు,విద్యా నగర్-గీత నగర్ అభివృద్ధి కమిటీ,విజయనగరం డెవలప్మెంట్ కమిటీల అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు కాలని లోకి చేరిన వరద నీరు

**:ఆందోళనకు గురవుతున్న ప్రజలు**

**సూర్య, రాయికల్**



గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు వివిధ గ్రామాలలో లోతట్టు ప్రాంతాలు వరదనీరుతో జల మయం అవుతున్నాయి. మండలంలోని రామాజీపేట హరిజన (మాల)కా లని లోకి వరద నీరు రావడం తో కాలనీవాసులు ఆందోళన చెందుతు న్నారు. గతేడాది భారీ వర్షాలకు ఇదే కాలనీలో వరదలు భారీగా చేరడం తో,అప్పుడు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.అలాగే ప్రస్తుతం మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు చుట్టుపక్కల నుండి వచ్చే వరద నీరు కాలనీ లోని ఇండ్ల మధ్య చేరి,నిల్వ ఉండడంతో రోజురోజుకు వరద నీరు రావడంతో ఇండ్లలోకి క్రిమి కీటకాలు, పాములు వస్తున్నాయని కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు.పలుమార్లు అధికారుల దృష్టికి,నాయకుల దృష్టికి తీసుకెళ్లిన ఎవరు పట్టించుకోవడంలేదని కాలనీవాసులు వాపోతున్నారు.ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి కాలనీలో వరద నీరు వెళ్లిపోయేల చర్యలు తీసుకోవాలని,అలాగే వ్యాధులు వ్యాప్తి చెందకుండా సానిటేషన్ చేయాలని కాలనీ వాసు కోరుతున్నారు.

## జ్యోతిష్మతిలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండల పరిధిలోని జ్యోతిష్మతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ( అటానమస్) కళాశాల ఆవరణలోని శ్రీ సాయి బాబా ఆలయంలో గురు పూర్ణిమను ఆలయ పూజారులు వేద శ్లోకాల మంత్రోచ్చరణ ల మధ్య సాయి బాబా దేవుడికి అభిషేకం సహా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఆలయ ప్రాంగణాన్ని మామిడి అరటి ఆకులు తోరణాలతో వివిధ రకాల పూలతో అలంకరించారు.ఆలయ ప్రాంగణం రంగుల మయం చేశారు.హారతికి జ్యోతిష్మతి విద్యాసంస్థల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు, చైర్పర్సన్ జువ్వాడి విజయ పాల్గొన్నారు. వేడుకలను తిలకించేందుకు విద్యార్థులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదే ప్రాంగణంలో కొలువుదీరిన సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాదాలు అందజేశారు.గురు పూర్ణిమ అనేది చాలా పవిత్రమైన వేడుక, ఇది ఆధ్యాత్మిక, వ్యక్తిగత ఎదుగుదలలో గురువుల యొక్క పాత్రను గౌరవించే సమయాన్ని గుర్తించే విద్యా, ఆధ్యాత్మిక గురువులను గౌరవించటానికి జరుపుకుంటారు. ఇందులో దేవాలయాలు, ఆశ్రమాలను సందర్శించి ప్రార్థనలు చేయడం, గురువులకు అంకితమైన పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది

## వర్తకులు వ్యాపారంతో పాటు సామాజిక సేవలో పాలుపంచుకోవాలి

**-ఘనంగా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం**

**సూర్య, రాయికల్**



వ్యాపార వాణిజ్యం చేసే వర్తకులు వ్యాపారంతో పాటు సామాజిక సేవలో పాలుపంచుకోవాలని రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు అన్నారు.రాయికల్ పట్టణంలోని వర్తక సంఘం ఆవరణలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. రాయికల్ మండల వర్తక సంఘం అధ్యక్షుడిగా ఎలగందుల సత్యనారాయణ వరుసగా కొన్ని ఏళ్ళ నుండి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల నూతన కమిటీ, కార్యవర్గ సభ్యులను మోర హనుమాన్లు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వర్తక వ్యాపారులు వ్యాపారంతో పాటు సామాజిక సేవలో పాలుపంచుకోవడం శుభ పరిణామం గత ఏడాది అధిక వర్షాలు వల్ల నష్టపోయిన కుటుంబాలకు ఆర్థిక చేకూర్పును అందివ్వడంలో తోడ్పడడం జరిగిందని ఆయన అన్నారు. అనంతరం నూతన అధ్యక్షులుగా ఎలగందుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా నరం శెట్టి మహేష్, కోశాధికారిగా సిద్ధంశెట్టి శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా అనంతుల సంపత్, ముక్క రంజిత్, సంయుక్త కార్యదర్శిగా చౌడారపు లక్ష్మీనారాయణ తో పాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి,సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి,మహేందర్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు గంప ఆనందం,డిస్ట్రిబ్యూటర్ కమిటీ జిల్లా అధ్యక్షులు నవీన్,మండల అధ్యక్షుడు మ్యాకల రమేష్,బట్టల వర్తక సంఘం అధ్యక్షులు మ్యాకల జనార్ధన్,సంఘ నాయకులు శివకుమార్,జగన్మోహన్,రమేష్ రవికుమార్, కార్యవర్గ సభ్యులతోపాటు మహిళలు వర్తక వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తగా ఉండాలి

**-మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని 12, 16, 32 వార్డులలో అధిక వర్షాలకు కూలిపోయే అవకాశం ఉన్న ఇళ్లను మున్సిపల్ రెస్క్యూ టీం సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధిక వర్షాలకు పురాతన ఇల్లులు కూలిపోవడం జరుగుతుందని అలాంటి ఇళ్లలో ఉండే వారిని పునరావాస కేంద్రాలకు తరలించడం జరుగుతుందనిఅత్యవసరమైతే టోల్ ఫ్రీ 6303127484 నంబర్ నందు సంప్రదించాలని తెలియజేశారు.



ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రాకూడదని సూచించారు. అనంతరం పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్, రంగంపల్లి రాజీవ్ రహదారి వద్ద గల కల్వర్టును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారుఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజాం మహంత కృష్ణ,జూనియర్ అసిస్టెంట్ దేవానంది రమాకాంత్, రెస్క్యూ టీం సభ్యులు బండి అనిల్, లక్ష్మీ నరసయ్య,అనాసి శ్రీకాంత్,ఆరెముల్ల శంకర్,సింగారపు శ్రీనివాస్,జగత సత్యం,వేముల సుధాకర్,శానిటేషన్ జవాన్ వేణు తదితరులు పాల్గొన్నారు

## కన్నుల పండుగగా అఖండ సాయి నామ సప్తహం

**-గురు పౌర్ణమి వేడుకలతో ముగింపు**

**సూర్య, రాయికల్**



ఓంసాయి శ్రీసాయి జయజయ సాయి, అంటూ భక్తుల భగవాన్ నామస్మరణ మధ్య,వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ అఖండ సాయి నామ సప్తహ కార్యక్రమం మండలంలోని ఇటిక్యాల సాయి బాబా మందిరంలో కన్నుల పండుగగా జరిగింది.ఆలయ నిర్మాణ కర్త, సాయప్ప ట్రస్టు చైర్మన్ చెన్నమనేని నివేదిత కృష్ణారావు ఆధ్వర్యంలో గత ఆరు రోజుల నుండి భక్తుల భగవాన్ నామస్మరణ మధ్య,వేద పండితుల సాయి నామ సంకీర్తన నడుమ సాయి నామా సప్తహ కార్యక్రమం ఆధ్యాంతం భక్తి భావంతో ఘనంగా జరిగింది.కార్యక్రమంలో చివరి ఏడవ రోజైన గురు పౌర్ణమి సందర్భంగా ఆలయంలో స్వామివారి మూలవిరాట్ కు పంచామృత అభిషేకాలతోపాటు,101 కలశాల తో అభిషేక మహోత్సవం వైభవోపేతంగా జరిగింది.ఈ సందర్భంగా సాయప్ప ట్రస్ట్ చైర్మన్ నివేదిత కృష్ణారావు ఆధ్వర్యంలో,వైస్ చైర్మన్ హిమవంతరావు పర్యవేక్షణలో అఖండ సాయి నామసప్తాహం ఘనంగా జరిగింది.ఇట్టి కార్యక్రమానికి హాజరైన భక్తులకు సాయప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు,రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు,మల్లాపూర్ ఎస్సై కిరణ్ కుమార్ గౌడ్ దంపతులు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పడాల తిరుపతి,గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ విష్ణు,స్థానిక నాయకులు నీరటి శ్రీనివాస్,సామల వేణు,ఆదిరెడ్డి,శ్రీనివాస్ గౌడ్,లింబాద్రిగౌడ్,నారాయణ గౌడ్,గంగారెడ్డి చంద్రశేఖర్,కొల్లూరి వేణు,సోమయ్య,ఎలగందుల రమేష్,ఎలిగేటి రామకృష్ణ,మహిపాల్,వాసరి రవి,ఏనుగంటి రవి, రాయికల్ మల్లాపూర్ మండలాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మండలవాసికి ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి/ ఎలిగేడు**

ఎలిగేడు మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన సృజన్ కు ఉస్మానియా యూనివర్సిటీ సైన్స్ విభాగం, పర్యావరణ శాస్త్రం లో “జీవ-గార్బేజ్ ఎన్జైమ్ ద్వారా -వ్యర్థ జలాల పారిశుధ్యం” కోసం తన 6 ఏండ్ల అరుదైన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. 5 ఏండ్ల పాటు యూ.జి.సి అందించే అత్యున్నత జూనియర్ రీసెర్చ్ ఫెలో (జె.అర్.ఎఫ్) ఫెల్లోషిప్ ను మెరిట్ ద్వారా సాధించారు. సమాజ మేలు కోసం తన పరిశోధన ఉపయోగ పడేలా అన్నివిధాలా ప్రోత్సహించిన తన సూపర్వైజర్ డా.డి.శశికళ, ఎస్.టి.ఎం.పన్న సొసైటీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.వేప చెట్టుకు వస్తున్న తెగులు నివారణ కోసం చేసిన పరిశోధనలకు డా.శశికల,డా.కాముని రాజుతో పేటెంట్ హక్కులు పంచుకున్నారు. తదుపరి పోస్ట్ డాక్టోరల్ ఫెలో చేయాలని ఆలోచిస్తున్నట్టు,అంతర్జాతీయ నిధులు,పూర్తి ఫండింగ్ వస్తే తప్పకుండా విదేశాల్లో పరిశోధన చేసి చూపిస్తానని సృజన్ తెలిపారు. సృజన్ గురుకుల విద్యార్థి,ఖైరతాబాద్ గవర్నమెంట్ కాలేజిలో డిగ్రీ,ఉస్మానియా యూనివర్సిటీలో ఎం.ఎస్.సి. ఇఫ్లూ ఇంగ్లీష్ అండ్ ఫారెన్ లాంగ్వేజ్ యూనివర్సిటీ నుండి ఎం.ఏ.ఇంగ్లీష్ అండ్ కల్చరల్ స్టడీస్ చేసి,సిఎస్ఐ ఆర్ - ఎన్ జి ఆర్ ఐ,ఈపిటిఆర్ఐ పని చేసిన్నట్లు ఆయన తెలిపారు.కాగా మండల విద్యా వంతులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.